8వ పాఠం నవంబరు 14-20

ప్రవచన వర్తమానాలను వివరించుట

సబ్బాతు మధ్యాహ్నము నవంబరు 14

ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 5:17-48; 1కొరింథి 16:20; మత్తయి 4:1-11; లూకా 10:25-28; లూకా 24:25-27; 44-49.

కంఠతవచనం : "మోషేయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను" (లూకా 24:27).

యేసు సిలువ వేయబడెను. పునరుత్థానుడైన తరువాత నిరుత్సాహముగా నడుచుకుంటూ వెళ్ళుచున్న ఇద్దరు శిష్యులకు యేసు కనబడెను. వారు ఈ విధముగా ఒప్పుకొనిరి. "ఇశ్రాయేలును విమోచింపబడబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించియుంటిమి" (లూకా 24:21) రోమీయుల అధికారము నుండి యూదులను విమోచించు మెస్సియా వస్తాడని శిష్యులు ఎదురుచూస్తున్నారు. పాతనిబంధనలోని మెస్సియాకు సంబంధించిన ప్రవచనములను పక్షపాతముతో మరియు అన్యాయమైన ఏక పక్ష వివరణనుబట్టి కలిగిన నిరుత్సాహము వలన సరియైన అవగాహన లేకుండా మెస్సియా కొరకు ఎదురుచూచారు.

మెస్సియా రాకడను గురించి తప్పుగా అర్థము చేసుకున్న ఆ ఇద్దరు శిష్యులకు క్రీస్తు విశాల దృష్టి కోణముతో చూడమని లేఖనములను వారికి వివరించుట ద్వారా వారి సమస్య తీరినది. (లూకా 24:25–27) లేఖనములను గూర్చి క్రీస్తు వారికిచ్చిన వివరణతో వారి నేత్రములు తెరువబడెను. లోలోపల వారి హృదయాలు మండుచుండ లేదా అని వారు ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. (లూకా 24:31,32). "అటు తరువాత యెరూషలేములో ఎక్కువ మంది శిష్యులు ఒక గుంపుగా చేరి యున్నపుడు యేసు వారికి కూడా కనిపించెను. "అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచెను" (లూకా 24:45 మరియు లూకా 24:33, 36, 44–49 కూడా చూడుడి).

ప్రవచన వర్తమానములను సరియైన సమాధానములో అర్థము చేసుకొనిన యెడల ఈ అనుభవములు వారిలో నిజమైన ఫలితాలను తెస్తాయి. ప్రవచనమును తప్పుగా అర్థము చేసుకున్న యెడల అది ఆత్మీయ విపత్తుకు నడిపిస్తుంది.

– నవంబరు 21, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 15

బైబిలు తనకు తానే వివరణ కర్తయై యున్నది

పరిశుద్ధ లేఖనాలను వివరించేటప్పుడు మన ఊహల ప్రభావము వాటి మీద ఎక్కువగా పనిచేస్తుంది. బైబిలు అంటే పురాతన లిఖిత పత్రముల సమ్మేళనము అనుకునే వారికి అది కలిగియున్న అనేక పుస్తకముల మధ్య ఐక్యత భావమును వారు చూడలేకపోతున్నారు. అయితే "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి" (2తిమోతి 3:16) అనే ప్రాథమిక భావమును పరిగణలోనికి తీసుకున్నట్లయితే అనేక పుస్తకములు కలిగిన బైబిలు కున్న మూలాధారమైన ఐక్యతను ప్రశంసించుటయే గాక బైబిలు తనకు తానే వివరణ కర్తయై యున్నదనే భావమును కూడా అంగీకరించెదము.

మత్తయి 5:17-48 చదువుడి. ఈ వాక్య సముదాయములో పేర్కొనిన పాతనిబంధన బోధనలను యేసు ఏవిధముగా వివరించెను?

మత్తయి 5:17-48 వచనాలను పైపైనే చదువుకుంటాము. ముందుకు సాగిన యెడల యేసు పాతనిబంధనలో తన సొంత నూతన బోధనలను పునఃప్రారంభించాడనే అభిప్రాయము మనకు ఏర్పడుతుంది. అయితే ఆ వాక్యాలనే పరిశీలనగా చదివిన యెడల యేసు పాతనిబంధనలోని లోతైన ఆధ్యాత్మిక పరిమాణములను స్పష్టగా వివరించుచున్నాడు. ఆ కోణములో మనము ఆ వాక్యమును చూచినపుడు యేసు యిర్మియా 31:31-33లో చేసిన వాగ్దానమును ఆయన నెరవేర్చుచున్నాడనియు, నూతన నిబంధనగా దేవుని ధర్మశాస్త్రమును ఆయన ప్రజల హృదయములు మనస్సులపై వ్రాయుచున్నాడు. (హెబ్రీ 8:8-10; హెబ్రీ 10:16తో పోల్చిచూడుడి).

కొన్ని సందర్భాలలో ఒకచోట వ్రాయబడిన లేఖన భాగమునకు అదే పుస్తకములో ఆ లేఖన భాగములకు వివరణము కనిపిస్తుంది. ఉదా: దానియేలు 2లో రాజైన నెబుకద్నెజరుకు వచ్చిన నిగూఢమైన అర్ధము కాని కలకు (దానియేలు 2:31-35) వాటి తరువాత ఉన్న వాక్యములనే కలకు సంబంధించిన వివరణమును కనుగొనగలము. (దానియేలు 2:36-45). అదే రీతిగా మత్తయి 13లో విత్తువాని ఉపమానము (మత్తయి 13:1-9) ఇవ్వబడెను. అటు తరువాత అదే అధ్యాయములో (మత్తయి 13:18-23) ఆ ఉపమాన భావము వ్రాయబడెను.

కొన్ని సమయాలలో వర్తమాన వివరణమును ఇచ్చిన ప్రవక్తే కాకుండా తరువాత వచ్చిన ప్రవక్త ఇవ్వడం జరిగింది. ఉదా: యిర్మియా 25:11,12లో యిర్మియా 29:10లో 70 సం॥ల ప్రవచన నెరవేర్పును 2దినవృ 36:22,23 ధృవీకరిస్తుంది. అయితే పాతనిబంధనలో పేర్కొనబడిన సమూనాలు క్రీస్తునందు నెరవేరినవి. మరియు అనేకమైన పాతనిబంధనలోని వాక్య సముదాయము అర్ధము నూతన నిబంధనలో వివరించబడెను.

పాతనిబంధన అనగా రూపములు లేక ఆకృతులు మరియు సంకేతములతో చూపించబడిన సువార్తయైయున్నది. నూతన నిబంధన అనగా పాతనిబంధనలో ఉన్న సువార్తకు సంబంధించిన సారాంశమై యున్నది. ఈ రెండింటిలో ఒకటి ఎంత ప్రధానమో రెండవది కూడా అంతే ప్రధానమై యున్నది. -ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు, పుస్తకము 2, పుట 104. నిజానికి నూతన నిబందన పాతనిబంధనకు దైవావేశము ద్వారా వివరణ కర్తయైయుండెను.

మనము బైబిలును అధ్యయనము చేసేటప్పుడు ఏర్పడే భావనల విషయములో గమనించుకొనుట ఎందువలన ప్రాముఖ్యము? బైబిలు దేవుని వాక్యమైయున్నదని ఎందువలన ముఖ్య భావనై యుండాలి? దేవుని వాక్యము మనకు తీర్పు తీర్చును గాని, మనము దానికి తీర్చము అని కూడా గ్రహించవలసియున్నది?

సోమవారం **నవంబరు 16**

చారిత్రాత్మక -సాంస్కృతిక సందర్భం

యెషయా 65:17-20 చదువుడి. క్రొత్త ఆకాశములు, క్రొత్త భూమిలో బాలురు నూరు సంవత్సరాల వయస్సుగలవారై చనిపోవుదురు. అనగా దీని అర్థము ఏమిటి? (యెషయా 65:20)

.....

యెషయా 65:2ని చారిత్రాత్మక నేపథ్యంలో పరిశీలించినచో క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో కూడా మరణము మరియు పాపులు జీవించుట అనే విషయాలుంటాయని ఎవరైనా నమ్ముదురు. నీతిమంతులు పునరుత్థానము చెందుదురు. (యెషయా 26:19) అనే వాగ్దానము పైన పేర్కొనిన విషయమును ఖండిస్తున్నది. నూతన ఆకాశము నూతన భూమిలో "మరెన్నడు ఉండకుండా మరణమును ఆయన మ్రింగివేయును. ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖము మీద బాష్పబిందువులను తుడిచివేయును" (యెషయా 25:8; యెషయా 65:19).

చూస్తుంటే (యెషయా 65:20 చిహ్నమును ఉపయోగించే భాషగా కనిపిస్తుంది. బాలురు 100 సం॥ల వయస్సు కలిగియుండుట ఏమిటి? ముందుగానే చెప్పబడినట్లు దాని చారిత్రాత్మక నేపథ్యమును పరిగణలోనికి తీసుకొని ముందుగా యెషయా 65:17-20 వరకు చదివితే, ఈ వాక్యమును (యెషయా 65:20) పద్య రూపములో కవితాత్మకముగా పేర్కొంటూ, ఇశ్రాయేలు దేశము ఏవిధముగా ఆశీర్వాదములను పొందుకొనబోవుచున్నదో అనే అభిప్రాయమును చూపించుచున్నది. అయితే దీవెనలను తీసుకొనుటకు వారు ముందుగా నిబంధనా ఒప్పందములకు విశ్వాసులైయుండాలి (ద్వితియో 28లో పోల్చి చూడుడి) యేసు మత్తయి 24లో చేసినట్లు అతి సమీపములో సంభవించనైయున్న సంఘటనలను తరువాత సంఘటనలతో సంబంధమును చూపించినట్లు యెషయా కూడా ఆవిధానమును అనుసరిస్తూ, ఇపుడు ఏమి సంభవించుచున్నవో వాటికి సూచనగా నూతన ఆకాశములు, నూతన భూమిలో జరుగబోవు సంఘటనలు సూచించుచున్నాడు.

యెషయాలో సూచించిన నూతన సృష్టి అనేది పూర్తిగా భవిష్యత్తులో సంభవించేది కాదు. అది అకస్మాత్తుగా విమోచనము, పాపక్షమాపణ అనే దేవుని మహిమ కార్యముల ద్వారా వర్తమాన కాలములోనే నూతన సృష్టి జరుగుట ఆరంభమైంది. ఇపుడు కూడా ప్రస్తుత ఇశ్రాయేలీయుల జీవితాలలో దేవుడు మరణమును ఓడించడం ఆరంభించెను అని ఈ వాక్యము ప్రకటించుచున్నది. ఈ భావము దీర్ఘాయుష్షు మరియు శిశు మరణముల నివారణ అనే వాగ్దానము ద్వారా తెలియజేయబడుచున్నది (యెషయా 65:20) ఇవన్నియు రాబోవు వాటిని ముందుగా సూచిస్తున్నవి.

1కొరింథి 16:20 చదువుడి. ఈ వాక్యము నేటి మన కాలమునకును, సంస్కృతికిని ఏవిధముగా అన్వయించగలము?

నూతన నిబంధన కాలములలో గ్రీకు సంస్కృతి ప్రకారము బంధువులు, స్నేహితులు ఒకరికొకరు ముద్దు పెట్టుకొనుట ద్వారా వారి మధ్య అభివందనలు తెలియపర్చుకునేవారు (రోమా 16:16; 1కొరింథి 16:20; 2కొరింథి 13:12; 1థెస్సలో 5:26లో పౌలు గ్రీకు సంస్కృతికి చెందిన సన్నిహిత అనురాగమును తెల్పు రీతిలో ఉన్న అభినందనలు తెల్పుకునే విధానమును అనగా ముద్దు పెట్టుకొని అభివందనలను తెల్పుకోవలసినదిగా పౌలు క్రైస్తవులను ప్రోత్సహించెను. అట్టి విధానము ద్వారా బైబిలు అనురాగముతో కూడిన బాంధవ్యము విశ్వాసుల మధ్య అనుసరించుట ద్వారా అందరూ దేవుని కుటుంబములో భాగస్తులని తెలుస్తుంది. కొన్ని సంస్కృతులలో ముద్దు పెట్టుకొనుట అంగీకారము కాకపోవచ్చును గాని, కరచాలనము చేయుట, హత్తుకొనుట, వంగి నమస్కరించుట సంస్కృతిపరముగా, ఆమోదయోగ్యముగా ఉండును. సంస్కృతి ఏవిధానమును అనుసరించినను, క్రైస్తవులు మాత్రము సంఘ సమావేశములలో ప్రేమ వాతావరణము మరియు అందరూ ఇక్కడ ఆహ్వానితులే, అంగీకరింపబడిన వారే అనే భావమును ప్రోత్సహించాలని పౌలు చెప్పుచున్నాడు.

మంగళవారం నవంబరు 17

సాహిత్యపరమైన సందర్భము

ప్రజాదరణ గల ఒక బోధకుడు మనుష్యుని గురించి ముచ్చటైన కథ చెప్పాడు. ఆ కథలోని మనుష్యుడు చాలా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొనుట వలన, తన యెడల దేవుని చిత్తమేమైయుంటుందో తెలుసుకోవాలనుకున్నాడు. అతడు బైబిలును తెరచి యాదృచ్ఛికముగా తన వ్రేలును మత్తయి27:5 మీద పెట్టెను ఆ వాక్యము ఈ విధముగా నుండెను. "అతడు (యేసును అప్పగించిన యూదా పోయి ఉరిపెట్టుకొనెను" ఈ వాక్యమును చదవగానే కొంచెము వెనుకంజ వేసి, మరలా అదే విధానము ననుసరించి ఈసారియైనా తనకు అనుకూలమైన వర్తమానము ఏమైనా దొరుకుతుందేమని మరొకసారి బైబిలును తెరిచెను. ఈసారి లూకా 10:37 మీద తన వ్రేలు పెట్టెను. "అందుకు యేసు నీవు వెళ్ళి ఆలాగు చేయుము" అని చెప్పెను. అతనికి దొరికిన రెండు వాక్యములు యదార్ధమైనవే. అయితే సందర్భమును బట్టి ఆ వాక్యాలను అర్ధము చేసుకోవాలి.

సాధారణముగా సాహిత్యపరమైన సందర్భమునుండి బైబిలు వాక్యములను వేరు పర్చుట వలన వికృత భావాలు ఏర్పడతాయి. బైబిలు లేఖనాలను ఆవిధానములను పరిశీలించుట వలన కృత్రిమ వాఖ్యానాలు వస్తాయి.

ఆది 3:1-5; మత్తయి 4:1-11 చదువుడి. ఆయా సందర్భములో మాట్లాడిన దేవుని వాక్యములను ఏవిధముగా సాతానుడు మార్పు చేస్తాడు?

కొందరు మనుష్యులకు జ్ఞానము లేకపోవుట వలన వారు బుద్ధిపూర్వకముగా బైబిలు వర్తమానాలను వక్రీకరించి చూపిస్తారు. సాతాను ఆవిధముగా రెండు సందర్భాలలో చేసినట్లు పై వాక్యాలు పేర్కొనుచున్నవి. అట్టి పరిస్థితులలో ప్రేరేపణ ఏదైనా ఫలితము మాత్రము ఎల్లప్పుడు నష్టదాయకముగా ఉంటుంది.

ఏదెను వనములో (ఆది 3:-5ను ప్రకటన 12:9తో పోల్చి చూడుడి) సాతానుడు హవ్వకు ఆకర్షణయైన రీతిలో మానవ భాషతో మాట్లాడుతూ సర్పము రూపములో ప్రత్యక్షమాయెను. ఆదిలోనే దేవుడు పలికిన మాటల సందర్భము నుండి బలవంతముగా వాటిని మార్చివేసెను. ముందుగా సాతానుడు ఆ మాటలను సాధారణమైన విషయమును గూర్చి మాట్లాడుచున్నట్లు మార్చివేసి తరువాత తన సొంత మోసపరితమైన వ్యాఖ్యానములను దేవుని మాటలకు ఆపాదించెను.

పరిశుద్ధాత్మ ద్వారా యేసు అరణ్యములోనికి కొనిపోబడినపుడు (మత్తయి 4:1-11; లూకా 4:1-13) "ఆ అరణ్యములోనికి క్రీస్తును శోధించి మోసము చేయుటకు సాతానుడు ఒక వెలుగు దూతగా ప్రవేశించెను"-ఎలెన్ జి వైట్, ఎడ్వంటు రివ్యూ అండ్ సబ్బాతు హెరాల్డు, డిశంబరు 18,1888, క్రీస్తుతో సాతానుడు జరిపిన సంభాషణలో కీర్తన 91:11,12 తప్పుగా ఉదాహరించి ఉద్దేశపూర్వకముగానే ప్రమాదకరమైన పరిస్థితులకు క్రీస్తును నడిపించుటకు "దేవుడు నిన్ను కాపాడును" అని ప్రలోభపెట్టెను.

ఏదెను వనములోను, అరణ్యములోను, మాట రూపములోను, లిఖితరూపములోను మానవులకు ఇవ్వబడిన దేవుని వాక్యమును వక్రీకరించి సాతానుడు శోధించిన విధానమును బట్టి చూస్తే మహా సంఘర్షణ ఉనికిలో ఉన్నదని నిరూపించబడుచున్నది. అందుచేత బైబిలు వాక్యములను వాటి యొక్క సందర్భమును బట్టి, అవగాహన చేసుకొనుట అవసరమని గుర్తించుటకు పైన పేర్కొన్న ఉదాహరణలు చాలా ప్రాముఖ్యమైనవి.

మన భావాలు ఎంత యదార్ధమైనవైనను వాటిని సందర్భమునుండి వేరు చేసి తప్పుడు వివరణ ఇవ్వాలనే శోధన నుండి ఎట్లు తప్పించుకొనగలము?

బుధవారం నవంబరు 18

వాక్యము యొక్క భావము

క్రైస్తవులందరు బైబిలును వారంతట వారు అర్ధము చేసుకొనవలెను. రక్షణ మార్గము విషయమై ప్రజలందరు అర్ధము చేసుకొనే విధముగానే బైబిలు చాలా స్పష్టముగా ఉన్నది. అయినా ఎంత తెలివితేటలున్నవారికైనను సవాలు చేయగల అనేక విషయాలు దానిలో కలిసి యున్నవి. పరిశుద్ధ లేఖనములనగా ఎన్నటికి తరిగిపోని ధన నిధి వంటి రక్షణ జ్ఞానమైయున్నది.

లూకా 10:25-28 చదువుడి. బైబిలును వివరించనవసరము లేదని కొందరు భావిస్తారు. అదే నిజమైతే యేసు యొద్దకు వచ్చిన ధర్మశాస్త్రోపదేశకుని "ధర్మశాస్త్రమందేమి వ్రాయబడియున్నదని" అడుగుతాడు? దీనిని మీరే విధంగా వివరిస్తారు? (లూకా 10:26).

బైబిలు వాక్యములోని భావమును గ్రహించుటకు ముందుగా ఆ వాక్యములో ఉన్న మాటలను అర్ధము చేసుకోవాలి. అటు తరువాత సాహితి సందర్భముగా ఎంత లోతుగా ఆ మాటలు ఉపయోగించబడెనో అని మొత్తము బైబిలంతటికి ఏ సందర్భమును సూచించుచున్నవో పరిశీలించాలి. దానిలో చారిత్రాత్మక సంస్కృతిపరమైన నేపథ్యము ఎంతవరకున్నదో పరిశీలించాలి. చివరికి లేఖనములు విశాల దృక్పధములో ఏమి బోధించుచున్నవో వాటికి సంపూర్ణ అంగీకారముగా మన భావాలుండాలి. ధ్యానించుచున్న వాక్యాలకు సమాంతరముగా

ఉన్న ఇతర వాక్యాలతో పోల్చి చదివిన యెడల నాలుగు సువార్తలలో చూపించబడినట్లు మన అవగాహన వృద్ధి చెందును.

మత్తయి 5:43-48ని లూకా 6:27-36 పోల్చి చూడుడి. మత్తయి 5:43-48లోని సందర్భము సమాంతరముగా లూకా 6:36లో కూడా ఉండుట వలన మత్తయి 5:48కున్న పరిపూర్ణమైన భావాన్ని అర్థము చేసుకొనుటకు అదెట్లు సహాయపడును?

విశ్వాసియైన బైబిలు వివరణకర్తకు వినయము మరియు వాక్యము యెడల మంచి అవగాహన కలిగిన అనుభవజ్ఞులై యుండుటకు చాలా అవసరము. గుర్తించుకోండి. మనలో ఎవ్వరికి మన సత్యము అని ఉండదు. అందరము ఒక నల్లని గాజుగుండా చూస్తున్నాము.

ఎల్లపుడు సత్యముతో కూడిన సిద్ధాంతమును కలిగియుండుటకు ప్రయాసపడవలెను (2తిమోతి 4:1-5) మనకు అర్థమైన విషయముమై ఏది స్పష్టముగా ఉన్నదో దానిపై మన నియమములను నిర్మించుకుంటూ వాటిని అనుసరించి నడుచుకొనుట చాలా ప్రాముఖ్యము. కాలము గడిచే కొలది మనకు స్పష్టముగా తెలియని విషయాలను గ్రహించుటకు అది సహాయపడును. నిత్యత్వమును గురించి జవాబులు దొరకని కొన్ని ప్రశ్నలు ఎల్లప్పుడు ఉంటాయి.

ఒక సమయములో నిన్ను కలవరపెట్టిన అర్థము కాని విషయమున్నను తరువాత కాలములో అది తేటగా వివరించబడిన అంశమును గూర్చి ఆలోచించు దేవునిని, ఆయన వాక్యాన్ని నమ్ముటకు, అర్థము కాని అంశాలకు ఏదో దినమున వివరణము దొరుకుతుందనే అనుభవమెట్లు సహాయపడుతుంది?

గురువారం — నవంబరు 19

బైబిలుకు సంబంధించిన వ్యాఖ్యానము

రెండు లక్ష్యములను దృష్టిలో పెట్టుకొని బైబిలును అధ్యయనం చేయాలి. వ్యక్తిగతమైన ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు ఇతరులను యేసు ద్వారా కలుగు ఒక రక్షణ బాంధవ్యములోనికి నడిపించుట. యదార్థమైన క్రైస్తవుడు పరిశుద్ధాత్మ నడుపుదల క్రింద సర్వ సత్యములోనికి నడిపింపబడును (యోహాను 16:13) అతడు దేవుని నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును (మత్తయి 4:4) "ఇతరులకు దేవుడు మనకు ఆజ్ఞాపించిన అన్ని విషయములను బోధించును" (మత్తయి 28:20) అని యేసు వివరించెను.

లూకా 4:16-30 మరియు లూకా 24:25-27, 44-49 చదువుడి. ఇక్కడ క్రీస్తు లేఖనములను వివరించిన విధానము నుండి ఏమి నేర్చుకొనగలము?

యేసు క్రీస్తు నిన్న నేడు, ఎల్లప్పుడు మార్గమును, సత్యమును జీవమునైయున్నాడు (యోహాను 14:6) అయినప్పటికి ఆయన బోధనలు లేఖనములోనే బలముగా ఆధారము చేసుకొనియున్నవి. ఉదా: మార్కు 1:14,15లో యేసు ఈ విధముగా పలికెను. "యోహాను చెర పట్టబడిన తరువాత యేసు కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించియున్నది. మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు గలిలయకు వచ్చెను" ఈ వాక్యాలలో పేర్కొనబడిన కాలము దానియేలు

9:24-27ను సూచించుచున్నది. కొండ మీది ప్రసంగములో (మత్తయి 5-7) యేసు నిర్గమ 20:13,14ను ఉదాహరించి చెప్పెను. (మత్తయి 5:21,27) లూకా 4లో ఆయన యెషయా 61:1,2 వాక్యమును ఉదహరించెను. యేసు బైబిలు వాక్యములను ఉదహరించే బోధించెను.

మరొక ఉదాహరణలో అపొ.కా. 8 మనకు ఈవిధముగా చెప్పుచున్నది. "ఐతియోపీయుడైన నపుంసకుడు ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చెను" (అపొ.కా. 8:27) అనగా అతనికి యూదా మతాచారములలో కొన్ని ఆచారములను గూర్చి బాగా తెలిసినవాడని అర్థమగుచున్నది. అతడు తిరిగి తన గృహమునకు ప్రయాణము చేయుచున్న సమయములో యెషయా గ్రంథము నకలు అతని యొద్ద ఉన్నందున దానిని జాగ్రత్తగా చదువుచున్నట్లు కనిపిస్తున్నది. అయినప్పటికిని పాపమును మోసికొని పోవు సేవకుని గూర్చి అతనికి తెలియనందున దానిని గూర్చి వివరించుటకు ఎవరి సహాయమైన దొరుకునేమోయని వెదకెను.

అతని గూర్చిన ఈ అనుభవము మనకు కొన్ని పాఠములను బోధించుచున్నది.

మొదటిది : సామాన్యముగా చదివే కొన్ని వాక్య భాగములు ఎల్లపుడు లోతైన అవగాహనకు నడిపించదు. రెండవది : పరిశుద్ధ లేఖనాలను అధ్యయనము చేసేటపుడు ఒకరి నుండి మరియొకరు నేర్చుకొనాలి. మూడవది : బలమైన బైబిలు వర్తమానములను ఇతరులతో పంచుకొనవలసిన కర్తవ్యము మన మీద ఉన్నది.

అంతట ఫిలిప్పు యెషయా గ్రంథము నుండి, పాతనిబంధన గ్రంథములోని వాక్యాలతో నపుంసకునికి బోధించగా అతడు బాప్తిస్మము పొందుటకు నడిపించబడెను (అపొ.కా. 8:35-39ను కీర్తన 51:12తో పోల్చుడి). లేఖనములను ఇతరులకు బోధించేటప్పుడు కూడా అదే లక్ష్యము కలిగియుండాలి (యోహాను 17:17)

కొన్ని సమయాలలో బైబిలు వాక్యములను అర్థము చేసుకొనుటకు ఇతరుల సహాయము వలన అవసరమైనను మన మనస్సులలో వేటిని నమ్ముచున్నామో వాటి విషయమై ఎటువంటి అనుమానములు ఎందుకు ఉండకూడదు?

శుక్రవారం — నవంబరు 20

అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్‌ను గూర్చి చదువవలెను.

ఎలెన్ జి వైట్ గూర్చి ఏవిధముగా చదువగలము? సరియైన విధానములో అర్థము చేసుకొనుటకు, ఆమె వ్రాసిన వర్తమానములను అన్వయించుకొనుటకు ఈ క్రింద కొన్ని మార్గదర్శిక సూచనలివ్వబడినవి.

మొదటిది : అనుమానమనే తలంపులతో కాకుండా, తెరువబడిన మనస్సుతో అనుకూలమైన వైఖరి కలిగి ప్రార్థనా పూర్వకముగా ఆరంభించాలి. మనము వినే ప్రతి విషయమును రంగుల కటకమువలె మన ఆలోచనా విధానము పనిచేస్తుంది. మన ఆలోచనలు నడిపించుటకు పరిశుద్ధాత్మ సహాయము మనకు అవసరము. వైట్ ఈ విధంగా వ్రాసింది. మీ సొంత అభిప్రాయాలను రుజువు చేసుకొనుటకు లేఖనాలు వెదకినచో,

మీరెన్నటికి సత్యమును చేరలేరు. ప్రభువు ఏమి చెప్పుచున్నాడో దానిని నేర్చుకొనుటకు లేఖనాలను వెదకండి – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 112. అదే విషయము ఎలెన్ వ్రాసిన వర్తమానాలకు నిజముగా వర్తిస్తుంది.

రెండవది : మీరేమి చదువుచున్నారో దాని సందర్భమేమిటో పరిశీలించండి. ఏదో విడివిడిగా మాట్లాడిన కొన్ని మాటల ప్రకారము లేక ప్రాథమికముగా తొలగించిన కొన్ని చారిత్రాత్మక పేరాలను ఆధారము చేసుకొని కొందరు జనులు ఆమె వర్తమానాలను అర్థము చేసుకొనుటకు ప్రయత్నిస్తారు. ఈ సందర్భములో తన అభిప్రాయమును తెలియపర్చెను –ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకం 1, పుట 57. సందర్భమును పరిగణలోనికి తీసుకొనకుండా, వారికి తోచిన అభిప్రాయమునే, భద్రపర్చుకునే కొందరు సంఘ సభ్యులకు సమస్యలు వస్తూనే ఉంటాయి.

మూడవది : మనము అనుసరించే నియమముల మీద దృష్టి పెట్టాలి. అసలు ప్రధానమైన విషయమేమిటి? ఎలెన్ ఏవిషయముపై తన దృష్టిని పెట్టి లేక ఏ వాక్య సముదాయమును గూర్చి నొక్కి చెప్పుచున్నది? ఉదా: 1894లో బేటిల్ క్రీక్, మిషిగాన్‌లో ఉన్న క్రైస్తవ సంఘ సభ్యులకు సైకిళ్ళు కొనవద్దని ఖండించింది –(సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 8, పుటలు 50–53 చదువుడి) ఎలెన్ ఇక్కడ దేవుడనుగ్రహించిన వనరులను బాధ్యతాయుతముగా ఆలోచించి వినియోగించుకొనవలెనని సూచించెను. (ఆ దినములలో ఒక సైకిలు కొనడమంటే ఎంతో డబ్బు ఖర్చు చేయవలసిందే)

నాల్గవది : ఒక అంశము మీద ఎలెన్ వ్రాసిన వర్తమానమునంతటిని అధ్యయనము చేయవలెను. ఒక అంశముపై ఆమె బోధించిన సందర్భాలు, అప్రసిద్ధమైన విషయాలు గుర్తించాలి. ఆమె జీవితకాలమంతా వ్రాసిన వర్తమానాలను కొందరు దుర్వినియోగపరచినందుకు దుఃఖించినది. ఆమె మనస్సుకు గాని, అభిప్రాయమునకు గాని సంబంధము లేని వాటిని ఆమె వ్రాతలని చెప్పి సారాంశమును వక్రీకరించుట జరిగింది. –ఎంపిక చేయబడిన వర్తమానములు, పుస్తకము, పుట 44.

ఐదవది : చివరిగా వైట్ ఆవిధముగా పలికినదా లేక వ్రాసినవా అని ముందుగా తెలుసుకొనాలి. లెక్కకు మించిన అబద్దపు వివరణలను, ఆమె ఇవ్వనట్టి వివరణలను ఇచ్చినట్లుగా ఆమెకు ఆపాదించేవారు. ఆమె వ్రాసిన వర్తమానములు నిజమైన వాటినే చదువుచున్నామని రూఢిపర్చుకొనుటకు ఆ వర్తమానమునకు చెందిన మూలాధారమును కనుగొని అవి నిజమో కాదో నిర్ధారించుకోవాలి. ఒక్కసారి ఆ ప్రక్రియ పూర్తయినచో నిజం బయటపడును. సంతృప్తి చెందగలము.

ఎలెన్ జి వైట్ వర్తమానమును మనకు అమూల్యమైన ప్రవచనవరముగా అనుగ్రహింపబడెను. వాటిని సరియైన రీతిలో చదివి ఇతరులతో పంచుకున్నపుడు అనేకమందికి ఆశీర్వాదముగా ఉండును. వాటిని దుర్వినియోగపరచి అన్యాయముగా వాటిని ఆమెకు వర్తింపజేయుట విచారకరమైన విషయమే.

❋✶❋